# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 26, మే 2023 — 8 పేజీలు




## 26న ప్రజావాణి కార్యక్రమం యధాతథం

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** ఈ నెల 26 సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయంలో యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారులు అందుబాటులో ఉంటారని, దరఖాస్తుదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమినించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## భగ్గుమంటున్న కూరగాయల ధరలు

2 లో..

**కిలో టమాట రూ.80, పచ్చిమిర్చి కిలో రూ.100**

**పేదల ప్రజలపై ధరల పోటు**

**బెంబేలుపోతున్న సామాన్యులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఏం కొనేట్టు లేదు..ఏం తినేట్టు లేదు.. కూరగాయల మార్కెట్‌కు వెళ్లితే రూ.వందకు కిలో సరుకులు కూడా రావడం లేదు. మండుతున్న ఎండలతో పాటు మార్కెట్‌లో కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి. కొన్ని రోజుల నుంచి కూరగాయల ధరలు విఫరీతంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలతో పాటు విద్యుత్ చార్జీల మోతతో సతమవుతున్న సామాన్యులపై కూరగాయల ధరల పెరుగుదల మరింత భారంగా మారింది. ఏ కూరగాయలు కొనాలన్నా ధరలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎండల తీవ్రతకు దిగుబడులు దారుణంగా పడిపోవడంతో ఈరేట్లు అమాంతం పెరిగిపోయాయి. రోజు రోజుకూ పెరుగుతున్న కూరగాయల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి.





2 లో..

## ప్రయివేట్ ఆస్పత్రిలో విధులు ప్రభుత్వ ఆస్పత్రిలో జీతాలు

**ఏజెన్సీ గిరిజనులకు అందని వైద్యం**

**చుట్టం చూపుగా వస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రధాన వైద్యులు**

**డాక్టర్ లేక తీవ్ర అవస్థలు పడుతున్న ఏజెన్సీ గిరిజనం**

**పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రధాన వైద్యులుగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్లు చుట్టం చూపుగా ఆస్పత్రికి వస్తున్నారని ఏజెన్సీ ప్రాంతం వాసులు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో జీతాలు తీసుకుంటూ మండల కేంద్రంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధాన వైద్యులు అందుబాటులోకి లేకపోవడంతో ప్రయివేట్ ఆస్పత్రులకు ఆశ్రయించాల్సి వస్తుందని ఏజెన్సీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం వస్తే డాక్టర్ లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు.

## జాతీయ అత్యవసర పాలన పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



5లో...

## వెనుకడుగు వేయని వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి అల్లోల**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** భారతదేశ ప్రజల ఆరాధ్యదైవం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని గాజుల్‌పేట్‌లో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.



2 లో..

# వెనుకడుగు వేయని వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఒక సాహసవంతమైన వీరుడని, ఎక్కడా కూడా వెనుకడుగువేయకుండా ముందు నిలబడి యుద్ధాలలో, అన్ని రంగాలలో గెలిచిన వ్యక్తి శివాజీ మహారాజ్ అని అన్నారు. భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ అందరివాడు ఎలానో ఛత్రపతి శివాజీ మహారాజ్ కఉఊడా అలాగే అందరి వాడని అన్నారు. పూర్తిగా సెక్యూలర్ భావాలతో ఉన్న వ్యక్తి శివాజీ మహారాజ్ అన్నారు. ఈ విషయంలో బీజేపీ రాజకీయం చేస్తుందని, అటువంటి వాటిని బీజేపీ వెంటనే మానుకోవాలని ఆయన హితవుపలికారు. మరోవైపు నిర్మల్ నడిబొడ్డున శివాజీ చౌక్‌లో 50 లక్షలతో కాంస్య విగ్రహం ఏర్పాటుచేసింది తామేనని అన్నారు. బీజేపీ శివాజీ మహారాజ్‌ని రాజకీయం చేయడం మంచిపద్దతి కాదని మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఏ ఒక్క బీజేపీ నాయకుడైన పాల్గొన్నాడా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనలేని బీజేపీ నాయకులు అమరుల గురించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. 2001లో మేము 41 మంది



ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలో సోనియాగాంధీకి, ప్రణబ్‌ముఖర్జీ, ఎందరో మంది నాయకులను కలిసి లేఖ ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 14 ఏళ్ల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే నిర్మల్‌కు జిల్లా సాధ్యం అయిందని అన్నారు. జిల్లా ఏర్పాటుతోనే నిర్మల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు.

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు

మొదటి పేజీ తరువాయి...

విరుస్తున్నాయి. ఏ కూరగాయలు కొనాలన్నా ధరలతో బెంబేలెత్తుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లో కిలో టమాట రూ.80, వంకాయలు కిలో రూ.50, బెండకాయలు రూ.50, పచ్చిమిర్చి కిలో రూ.100, అల్లం కిలో రూ.240, బంగాళదుంప కిలో రూ.30, బీరకాయలు కిలో రూ.60, ఉల్లిగడ్డలు కిలో రూ.45, దొండకాయలు కిలో.40 అమ్ముతున్నారు. ఎండలు మండిపోతుండడంతో ఆ ప్రభావం పంటలపై పడి దిగుబడి తగ్గడంతో కూరగాయల ధరలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. మార్కెట్‌లోకి వెళ్లాలంటే పేద, మధ్య తరగతి ప్రజలు ధైర్యం చేయలేని పరిస్థితి ఏర్పడింది. రెండు, మూడు నెలల క్రితం



కూరగాయల ధరలు కొద్దిగా అందుబాటులో ఉన్నా ఇప్పుడు ఆకాశాన్నంటుతున్నాయి. పేద కుటుంబాలకు మూడు పూటల కూరగాయల భోజనం తాహతుకు మించిన భారంగా మారుతోంది. ధరలు బాగా పెరిగాయి. నెల కిందట, ప్రస్తుతం ధరలకు ఎంతో తేడా ఉంది. ఏది కొనాలన్నా రూ.100పైనే ఉంది. ఇలాగైతే సామాన్యులు బతకడం కష్టమే. కూరగాయల ధరలను నియంత్రించాల్సి న అవసరం ఉంది.

**రేటు చూస్తే భయమైతాంది... గంగమ్మ, రైతు కూలీ, తలమడుగు**

ఏ కూరగాయ ముట్టుకున్నా రేటు చెప్పంగనే భయమైతాంది. కూరగాయల ధరలు టమాటలు కొనాలంటే మనసొస్తలేదు. రూ.80కు కిలో అంటున్నారు. పచ్చిమిర్చి ధర వింటే భయమేస్తోంది. రూ.100 చెబుతున్నారు. ఏ కూరగాయ తిన్నాలన్నా రూ.50 కంటే ఎక్కువగానే ఉన్నది. కూరగాయలు కొనాలంటే డబ్బులు కూడా సరిగ్గా ఉండవు. ఇప్పుడు కూరగాయల రేట్లు ఇంతలా పెరుగుతే వేరే వాళ్ల దగ్గర నుంచి అప్పు తెచ్చుకొని మరి కూరగాయల కొనాల్సి న పరస్థితి వచ్చింది.



# ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతోనే ఆరోగ్య తెలంగాణ

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో కలిసి పనిచేస్తేనే ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో ఆరోగ్య,సిటి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ గంధం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఒకే గొడుగు కింద ఇండియన్ మెడికల్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఆవో గావ్ చలో అనే కార్యక్రమంలో భాగంగా వైద్యులు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు బస్తీ,పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసిందన్నారు. వ్యాధుల భారిన పడిన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొనే కంటే ముందుగానే పరీక్షలు చేయించుకొని చికిత్సలు పొందాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛత కోసం పాటుపడుతుందని, ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్,ట్యాంకర్ అందజేసిందని తెలిపారు. ఎక్కడ చెత్త ఉంటుందో అక్కడ రోగాలుంటాయని, ఎక్కడ పరిశుభ్రంగా ఉంటుందో అక్కడ రోగాలుండవన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే స్వచ్ఛత అవార్డుల్లో 30 శాతం అవార్డులు తెలంగాణ రాష్ట్రానికే దక్కడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వర్‌రావు, పాక్స్ చైర్మన్ జోగినిపెల్లి సందీప్‌రావు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దావ సురేష్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రయివేట్ ఆస్పత్రిలో విధులు ప్రభుత్వ ఆస్పత్రిలో జీతాలు





మొదటి పేజీ తరువాయి...

నెలకు పది పదిహేను రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. అడిగేవారు దిక్కు లేక తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఏజెన్సీ ఆదివాసులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ఏజెన్సీ ప్రాంతం ఆదివాసీలు సతమతమవుతున్నారు. పలు రకాల వ్యాధులతో బాధపడుతు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన వైద్యునిపైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరి అధికారులు ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో

# టిబిజికెఎస్ విఫలం

**- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం**

**- మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**- ఐఎన్‌టియూసిలో పలువురు యువ కార్మికులు చేరిక**

**నస్పూర్, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టిబిజికెఎస్ విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన పలువురు సింగరేణి యువ కార్మికులు ఐఎన్‌టియూసిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావు, ఐఎన్‌టియుసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్‌లు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. సిఎం కేసిఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. టిబిజికెఎస్ నాయకులు పైరవీల కోసం పనిచేవారే తప్ప కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియూసి విజయానికి కార్మికులు కృషి చేయాలన్నారు. బొగ్గు గనులను ప్రైవేటికరించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేలం వేస్తుందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెట్టి శంకర్ రావు, సిద్దం శెట్టి రాజమొగిలి, ధర్మపురి, తూముల నరేషన, కలవేణ శ్యాం, భీం రావు, గరిగె స్వామి, నరేందర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే పార్టీ నుంచి తొలగించాలి

**- ఖానాపూర్‌లో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



గత రెండు రోజుల క్రితం అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ముదిరాజ్ జాతినంతటిని నీచాతినీచంగా తిట్టాడని, ఆయనను పార్టీ నుంచి వెంటనే తొలగించాలని ఖానాపూర్‌లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు ఆదివారం పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంతకుముందు ఖానాపూర్ పెద్దమ్మతల్లి ఆలయం నుంచి పలు వీధులగుండా ముదిరాజ్ సంఘ సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థుడు, జిఎస్ఆర్ టివి ప్రతినిధిని అని చూడకుండా పాడి కౌశిక్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు తిట్టాడని, అంతేకాకుండా కాలిబూటుతో తన్నుతూ, పిడిగుద్దులు గుద్దుతు చిత్ర హింసలకు గురిచేశాడని అన్నారు. ముదిరాజ్ జాతి మొత్తాన్నే కాకుండా జర్నలిస్టుపై దాడిచేయడం సమాజానికి సిగ్గుచేటని అన్నారు. ఇటీవల అమరవీరుల స్థూపంలో తనపేరు లేదని కూల్చివేయడంతో టివి ప్రతినిధి దాన్ని చిత్రీకరించే క్రమంలో జర్నలిస్ట్ అజయ్‌పై కక్షపెంచుకుని ఇంటికి రప్పించుకుని హత్యాయత్నంచేయబోయాడని పేర్కొన్నారు. అందుకు టివి ప్రతినిధి ముందుజాగ్రత్తపడి అక్కడి నుంచి తప్పించుకున్నాడని తెలిపారు. లేకుంటే అతని ప్రాణాలే పోయేవని మండిపడ్డారు. వెంటనే పాడికౌశిక్‌రెడ్డిని పార్టీ నుంచి తొలగిస్తారా లేదా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయమంటారా అని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ అండదండలతో పాడి కౌశిక్‌రెడ్డి ఇలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. పాడికౌశిక్‌రెడ్డిని పార్టీ నుంచి తొలగించకఉంటే వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్దిచెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహాజన్ సంపర్క్ అభియాన్‌లో ఇంటింటికి జానుభాయ్ రమేష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలోనఇ బూత్ అధ్యక్షుడు నారవేని సాయికుమార్ ఆధ్వర్యంలో బూత్ నంబర్ 228లో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, పెంబి జడ్పీటిసి ఖానాపూర్ నియోజకవర్గంలో లోకల్ నాయకురాలు భుక్యా జానుభాయ్ రమేష్ ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ 9 ఏళ్ల పాలన విజయాలను సుపరిపాలన, సంక్షేమ పథకాల గురించి వివరించారు. మోదీకి మద్దతు తెలపాలని, ప్రతీ ఒక్కరూ 9090902024 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరడం జరిగింది. వారితో పాటు భూత్ అధ్యక్షుడు నారవేని సాయి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, బూత్ ప్రధాన కార్యదర్శి ఎనుముల ప్రశాంత్, ఉపాధ్యక్షుడు దాసరి సాయి కిరణ్, శేఖర్, బిజెపి సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, నరేంధర్, మనోహర్ తదితరులు ఉన్నారు.



# నిర్మల్ బీజేపీ కార్యాలయంలో ఎమర్జెన్సీ దినోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ బీజేపీ కార్యాలయంలో ఎమర్జెన్సీ దినోత్సవాన్ని ఆదివారం రోజు బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నం నారాయణగౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోట సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఆడెపు సుధాకర్, అయ్యన్నగారి రాజేంధర్, దశరథ పోశెట్టి, జంగిటి నారాయణ, శశిరాజ్ వర్మ, మహేంధర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్లబ్ సేవలను విస్తృత పరచాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



వాసవి క్లబ్ సేవలను విస్తృత పరచాలని ఆ క్లబ్ వి107ఎ గవర్నర్ కొండ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించిన దాన్ టు డస్క్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. క్లబ్ సభ్యులు నిరుపేదలకు సేవలు అందించడంలో ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం 20 మంది మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సభ్యులు రవీందర్, విద్యాసాగర్, శ్రీకాంత్, వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు చిలువేరి వెంకన్న, ఉపాధ్యాక్షుడు గుండా బాలేష్, వైశ్యులు పిన్న వివేక్, వేణుగోపాల్, రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి అభిలాష్, కోశాధికారి సాయితో పాటు స్థానిక ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ స్పూర్తితో ఉద్యమిస్తాం

**-అఖిల భారత విద్యార్థి బ్లాక్(ఎఐఎస్బి)**

**జిల్లా కార్యదర్శి అల్లిసాగర్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా కార్యదర్శి అల్లిసాగర్ ఏఐఎస్బి జెండాను ఎగురవేసి ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను పునిపుచ్చుకొని నిరంతరం విద్యారంగ సమస్యల మీద పోరాడుతూ, ఎన్నో అలుపెరగని ఉద్యమాలు చేస్తూ గత 72 సంవత్సరాలుగా విద్యార్థులకు అండగా నిలుస్తూ, విద్యార్థుల సమస్యలను పాలకుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తూ, పాలక ప్రభుత్వాల అసమర్ధ పాలనను నిలదీస్తూ 73వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్, అఖిల్ సాయి, ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




నిర్మల్ పట్టణంలోని సాగర్ కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలో లక్ష్మణచాంద బాబాపూర్ గ్రామానికి చెందిన బొట్టు శ్రీకాంత్ యాదవ్ దంపతుల కుమారుడు శ్రీహన్ష్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# గొడిసెరలో భీమన్న ఆలయంలో పూజలు

లోకేశ్వరం, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని గొడిసెర గ్రామంలో గల భీమన్న ఆలయంలో గ్రామ సర్పంచ్ కారగిరి భోజవ్వ గంగాధర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమన్న ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ తన సొంత ఖర్చులతో లక్ష పదివేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఆదివారం రోజు నాయక్‌పోడ్ కుల సంఘం పెద్దలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భీమన్న ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భీమన్న ఆలయ నిర్మాణానికి తనవంతు కృషి చేశానని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారారోగ్యాలతో, పాడిపంటలతో చల్లంగా ఉండాలని ఆ దేవుడికి మొక్కుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్‌పోడ్ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్లామ్ స్టూడియోను ప్రారంభించిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ చౌరస్తా నందు నూతనంగా ఏర్పాటుచేసిన గ్లామ్ స్టూడియోను ఆదివారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన పూజ కార్యక్రమంలో మంత్రితోపాటు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, మాజీ డిసిసిబి చైర్మెన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ శ్రీకాంత్ యాదవ్, డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు

**-మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



కొక్కిరాల రఘుపతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. వేసవిలో 64 రోజుల పాటు కొనసాగిన మంచి నీటి సరఫరా పథకం ముగింపు సందర్భంగా ఆదివారం ప్రేమ్‌సాగర్ రావు నీటి సరఫరా చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ట్యాంకర్ల అవసరం లేకుండా ఇంటింటికి త్రాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అధికార పక్షం ఎన్ని ఆటంకాలు సృష్టించినా సొంత ఖర్చుతో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా వేసవిలో త్రాగునీఉ సరఫరా చేశామన్నారు. గోదావరి పక్కన బోర్ వేసి తొలిసారి 6 ట్యాంకర్లతో కార్మిక కాలనీలో నీరు అందించామని, తన ప్రయత్నాన్ని అధికార పక్షం అడ్డగించడానికి శత విధాలుగా ఆటంకలు సృష్టించిందని, ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా ఆరు ట్యాంకర్ల స్థానంలో అదనంగా మరో ఆరు ట్యాంకర్లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. మంచిర్యాల, నస్పూర్ పురపాలక సంఘాల్లో నీటి సమస్య లేకుండా తన వంతు ప్రయత్నం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిళ్ల వేణు, నాయకులు భూపతి శ్రీను, సంపత్ రెడ్డి, మల్లేష్, దేవేందర్, రామూర్తి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తాండూర్ మండలంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సురభి ఫంక్షన్ హాల్‌లో బెల్లంపల్లి నియోజకర్గ స్థానికులకే టికెట్ ఇవ్వాలని ఏఐసిసి డీసీసీ ఈ కార్యక్రమం సందర్భంగా విన్నవించుకోవడం జరిగింది. తాండూర్ మండల అధ్యక్షులు సూరం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 30సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న ఏఐసిసి డిసిసి వారు తెలిపిన ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొని ఎండనక వాన అనక అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఆ కష్టాలను కూడా అధికమించి కేవలం పార్టీ కోసం పని చేస్తున్నా స్థానికులకు టికెటన ఇవ్వాలని మండల స్థాయి, బూత్ స్థాయి నాయకులకు కార్యకర్తలకు ప్రజల్లో మంచి అనుబంధాలు ఉన్నాయి. కాబట్టి ఏఐసిసి, డిసిసికు గడ్డం వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గం ఆశించడం హాస్యపదం గడ్డం వినోద్ వెంకటస్వామి ఇప్పటివరకు ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం జరగడం లేదు మొన్నటికి మొన్న దేశమంతట నిర్వహించిన భారత్ జోడోయాత్ర కానీ పీపుల్స్ మార్చ్ పాదయాత్రగాని అలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఏ కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరగలేదు. వినోద్ వెంకటస్వామి గత ఎన్నికల్లో బీస్పి పార్టీ తరుపున 40వేల మెజార్టీ వచ్చిందని చెప్పుకుంటున్నారు. ఈ సారి కాంగ్రెస్ టికెట్ వస్తే ఖచ్చితంగా గెలుస్తారని అంటున్నారు కానీ అది వాస్తవం కాదు గత ఎన్నికల్లో సిపిఐ పొత్తు ఉండడం వల్ల అదిష్టానానికి ఎన్నిసార్లు పొత్తు వద్దు అని కోరిన పట్టించుకోకుండా సిపిఐకి టికెట్ ఇవ్వడం జరిగింది. అది నచ్చక స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బీస్పి నుండి పోటీ చేసిన గడ్డం వినోద్‌కు సపోర్ట్ చేయడం జరిగింది. దాని వల్ల ఆయనకు 40వేల మెజార్టీ రావడం జరిగింది. ఇప్పుడు స్థానికులకే టికెట్ ఇస్తే తప్పకుండా గెలిచి చూపిసత్మని కోరడం జరుగుతుంది గడ్డం దినోద్ వెంకటస్వామి లాంటి వారికి టికెట్ ఇవ్వడం సమంజసం కాదని ఏఐసిసి డిసిసిలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి



ప్రభాకర్(ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్), సూరం రవీందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, రోడ్డ శారద డిసిసి మెంబర్, నాతరి స్వామి నియోజకవర్గ నాయకులు, కావర్తి సుభాష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, షేక్ మోమిన్ అలీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, అఫ్జల్ సీనియర్ నాయకులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొంగల మల్లేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గెల్లి జయరాం, సీనియర్ నాయకులు తాండూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులుగా దాసరి ప్రతాప్ ఏకగ్రీవ ఎన్నిక

**-రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధుకర్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సంగం బలోపేతంలో భాగంగా బెల్లంపల్లి పట్టణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లా డుతూ రెండవ విడత దళిత బంధు మాలలకు 50శాతం యూనిట్ల కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను తిరిగి పునఃప్రారంభించాలని మాలల ఐక్యత కోసం అభివృద్ధి కోసం అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం సైనికుల పనిచేయాలని అన్నారు. ఉపాధ్యక్షులుగా భూపెల్లి శ్రీధర్, గీసా రాజేశం, కాపురపు కిరణ్, ప్రధాన కార్యదర్శిగా పైడిమల్ల చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల గోపాల్, కోశాధికారి పట్నం చక్రధర్, కార్యదర్శిగా సోగాల రవికుమార్, రామిల్ల ప్రదీప్‌లను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే పట్టణ యూత్ అధ్యక్షులుగా కట్ట రామ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా సుంకిత సమ్మయ్య, సొత్కు శ్రీనివాస్, నంది కొమరయ్య, బూపెల్లి రాజేశ్వర్, తొగరి సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా ఓరం రాజనర్సు,సుగాసి కృష్ణ, పసుల మోక్షానందం, పొట్ల శేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రవి కుమార్, ఎరుకల నర్సింగ్, దాసరి శివ, ఈద తిరుపతి, రౌతు తిరుపతి, గుండా బానేష్, జుట్టు నర్సీ, అంగూరి సుభాష్, బట్టల రమేష్, పట్టి రాము తదితరులు పాల్గొన్నరు.

# దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం..

తిమ్మాపూర్:ప్రభాతవార్త

కాళేశ్వరం దైవ దర్శనానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళుతున్న 15 మంది ఉన్న తుఫాన్ వాహనం డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్త గా నడుపుతూ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది .ఎల్ యం డి ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనలో డ్రైవర్ కంచర్ల రవితో సహ తుఫాన్‌లో ప్రయానిస్తున్న సోమయ్య లక్ష్మీ, భాగ్యమ్మ, సత్యనారాయణ ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వీరిని అంబులెన్స్‌లో చికిత్స కొసం కరీంనగర్ హస్పిటల్‌కి తరలించారు. ప్రమాద సంఘటనపై ఎల్ యం డి ఎస్సై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మంచిర్యాల వార్త

## రాష్ట్ర పద్మశాలి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు

మంచిర్యాల, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్‌లోని కళ్యాణి గార్డెన్‌లో రాష్ట్ర ముఖ్యనాయకులు రామ శ్రీనివాస్, బూ మల్లేశం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో త్వరలో జరగనున్న జల్లాల రాష్ట్ర ఎన్నికల నిర్వహణ విధి విధానాలపై జిల్లా నాయకులు పలు సూచనలు అందించారు. పద్మశాలీయుల అభ్యున్నతి, చట్ట సభల్లో ప్రాధాన్యతపై మాట్లాడారు. ఈ సమావేశానికి మంచిర్యాల జిల్లా ముఖ్య నాయకులు చిలగాని సుదర్శన్, సామల సత్యనారాయణ, చెలిమెల అంజయ్య, ఆవిడపు వెంకటేశం, గుండేటి యోగేశ్వర్, గుడిమల్ల వెంకటేశ్వర్లు, వెన్నం లక్ష్మీనారాయణ, చింతం మొగిలి, గాదాసు శంకరయ్య, ఉడుత మొగిలి, బందారి రాజేశం, 33 జిల్లాల నాయకులు, రాష్ట్ర కోర్ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలీయులు,“అభ్యున్నతి” పై చేసిన కవితా గానం రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందింది.

## సేవా కార్యక్రమాల నిర్వహించిన వాసవి క్లబ్ సభ్యులు

మందమర్రి, ప్రభాతవార్త




వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్స్‌లో భాగంగా ఆదివారం మందమర్రి వనిత క్లబ్ ఆధ్వర్యంలో రైతుకు సన్మాన కార్యక్రమం 20 మందికి చీరలు, నిరుపేద 5కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండా చంద్రశేఖర్, గవర్నర్ గెస్ట్ కోడిప్యాక విద్యాసాగర్, రీజియన్ చైర్మన్ ఆకినపల్లి రవీందర్, జోన్ చైర్మన్ ధనలక్ష్మీ, రీజినల్ సెక్రటరీ మధుశ్రీ, మందమర్రి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తమ్మిశెట్టి మంజుల సెక్రటరీ గంప రమ్య ట్రెజరర్ గద్దం మాలతి బొడ్డ కవిత, గంప శ్రీదేవి, గద్దం సరిత, సరోజ సావిత్రి, ఉమా, గర్రెపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన వెలిచాల రాజమౌళిగౌడ్(55) సంవత్సరాలు అనే గీతా కార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడడంతో మరణించాడు. సమాచారం అందుకున్న జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి,పోస్టుమార్టంకు తరలించారు. రాజమౌళిగౌడ్ నిరుపేద కుటుంబం కావడంతో బీసీ కార్పొరేషన్ ద్వారా తక్షణ సహాయం అందించాలని గ్రామస్థులు కోరారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# జాతీయ అత్యవసర పాలన పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



జాతీయ అత్యవసర పాలన పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపి రాష్ట్ర సీనియర్ నాయకుడు గోనె శ్యాంసుందర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బీజేపి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలోనే జూన్ 25,1975 ఒక చీకటి రోజుగా చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తు చేశారు. ఇదే రోజున నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అంతర్గత అస్థిరత, అశాంతిని కారణంగా చూపుతూ జాతీయ అంత్యవసర పాలన పరిసిన్తఇని ప్రకటించింది. భారత రాజ్యాంగం దేశంఓలని ప్రతీ పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కారని తెలిపారు. 1975లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన అత్యవసర పాలనను భావితరాలు తెలుసుకోవలిసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అప్పటి ఉమ్మఇ రాష్ట్రంలో 6 వేల మంది, దేశం మొత్తంలో లక్ష 25 వేల మందిని జైల్లో నిర్బంధించారని వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి భావితరాలు ఇలాంటి సంఘటనను వ్యతిరేకించారని ఆయన కోరారు. ప్రజలు నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా ప్రభుత్వంపై పోరాటం నిర్వహించారని దీన్ని తట్టుకోలేక దాదాపు ఇరువై ఒక్క నెలలు ఈ అత్యవసర ప్రభుత్వాన్ని కొనసాగించారని గుర్తు చేశారు. అంతకు ముందు అత్యవసర పరిస్థితుల్లో జైలు జీవితం అనుభవించిన దీక్షితులుని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి శ్రీకాంత్, వి.వి దీపితులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చెర్ల మురళి, కోట్నాక్ విజయ్, ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్మారాం నాయక్, కొంగ సత్యనారాయణ, కృష్ణకుమారి జిల్లా ఉపాధ్యాక్షులు బానోత్ వెంకట్ నాయక్, చాన్కపురి గణపతి, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, మైలామూదు చార్ జిల్లా అధ్యక్షురాలు కొమురం వందన , యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎలగతి సుజిత్ తో పాటు మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి బిడ్డ ఎన్ఐటిలో సీటు సాధించడం ఎంతో గర్వకారణం

**-రాష్ట్ర అధ్యక్షులు**
**కోవ దౌలత్ రావు మొకాశి**

జైనూర్ ,ప్రభాతవార్త :

ఆదివాసి ముద్దుబిడ్డ కుమ్ర పద్మ (ఎన్ఐటి) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీటు సంపాదించిన కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోఇన రాశిమెట్ట కొద్దుగూడ గ్రామానికి చెందిన కుంర పద్మ ఆదివాసి బిడ్డ ఎన్ఐటిలో సీటు సాధించడం ఆదివాసి సమాజానికి ఎంతో గర్వకారణమని తెలంగాణ ఆదివాసి యువసేన రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్‌రావు ముకాసి అన్నారు. ఆదివారం కొద్దుగూడలో సీటు సాధించిన పద్మకు ఆయనతో పాటు నాయకులు శాలువా కప్పి, పుల బోకే, కొంత నగదుతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా దివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్‌రావు మొకాశి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వనరులను అందిపుచ్చు కొని తాను అనుకున్న ఉన్నత ఆశయాన్ని సాధించిన కుంరం పద్మకు ఆదివాసి సేన తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. దాదాపుగా 10 సంవత్సరాల నుండి తన తండ్రి మతిస్థిమితం కోల్పోయి ఎక్కడున్నాడో కూడా తెలియని పరిస్థితిల్లో కుటుంబాన్ని పోషించడానికి తల్లి పడుతున్న కష్టాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ ఇద్దరు అక్కలు, ఒక అన్న బావ సహకారంతో తాను అనుకున్న ఆశయాన్ని సాధించుకోవటం మాములు విషయం కాదని ఆయన అన్నారు. నేటి తరం యువతకు కుంరం పద్మ స్ఫూర్తిదాతగా నిలుస్తుందని ఆయన అన్నారు. చదువుకోవాలనే తపన అనుకున్న దాని సాధించాలంటే సంకల్పం ఉంటే ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని ఉన్నత ఆశయాలను చేరుకోవచ్చని ఆయన అన్నారు. ఒక వైపు తండ్రి లేదని బాధతో ఇంకో వైపు తండ్రి లేదని బాధతో ఇంకో వైపు ఆర్థిక పరిస్థితులు బాగా లేక నిస్సహాయంగా ఉండి పోకుండా దృడ సంకల్పంతో అధునాత సాంకేతిక సాధన వనరుల సహాయంతో ఎన్ఐటిలో సీటు పొందటం తన ఉజ్వల భవిష్యత్తుకు దారితీస్తుందని ఆయన ఆమెను కొనియాడారు. ఉన్న చదువులు పూర్తి చేసుకుని మంచి ఉద్యోగం సంపాదించి జీవితంలో స్థిరపడిన తర్వాత ఆదివాసి సమాజ అభివృద్ధికి పాటు పడాలని ఆయన సూచించారు. ఆమె ఉన్నత చదువుల కొరకు ఐటిడిఏ వారు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఆదే విధంగా రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం మంజూరైనప్పటికి ఇప్పటి వరకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఎక్కడ కూడా నెలకొల్పగ పోవడం శోచనీయమన్నారు. తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పె విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి ఆదివాసుల అభ్యున్నతికి పాటుపడాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు తోడసం భూమ పటేల్, ఆదివాసి సేన జిల్లా అధ్యక్షుడు గణపతి, రాష్ట్ర నాయకులు వామనర్రావు, ఆయా మండలాల అధ్యక్షులు సుదర్శన్, వెంకట్‌రావు, గుణవంత్‌రావు, రాయిసెంటర్ సార్మేడి కుంర దోందెరావు, గ్రామ పేటేల్ రాము, అర్జున్, ఆదివాసి సేన నాయకులు, కొద్దుగూడ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా భార్గవ అర్చక సమాఖ్య ఎన్నికలు ఏకగ్రీవం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా భార్గవ అర్చక సమాఖ్య ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక కేస్లాపూర్ అంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎంనికైన వారిని సన్మానించారు. కార్యవర్గ సమావేశంలో జంగు సత్యనారాయణ, శంకర్ శర్మల సమక్షంలో సభ్యులతో చర్చించి ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో



జిల్లా గౌరవ అధ్యక్షుడుగా శంకర్, జిల్లా అధ్యక్షులుగా ఓజ్జల శిరీష్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా వారణాశి శ్రీనివాసరావు, కోశాధికారిగా సంతోష్ శర్మ, ఉపాధ్యాక్షులు, సహాయ కార్యదర్శులు, ఇతర కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన శిరీష శర్మను ఆలయ కమిటి అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న పిన్న వివేక్, డాక్టర్ రమేష్, డాక్టర్ మధుకర్‌రావు, నారాయణమూర్తి , ఉదయ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అర్చకులు మహేష్ శర్మ, శ్రీధర్ శర్మ, ఢిల్లీ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల వైద్యం, కీళ్ళ నొప్పులు, చర్మ వ్యాధీ, ముక్కు, చెవి, గొంతు, కంటి వైద్యం, స్త్రీల సంబంధిత, సాధారణ వైద్య విభాగం తో పాటు వివిధ జబ్బులకు వైద్య నిపుణులచే రక్త వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 300 మంది వైద్య పరీక్షలు చేసుకుని మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... పల్లెకు పోదాం ఛలో ఛలో కార్యక్రమంలో భాగంగా మోత్కులగూడెంకు చెందిన వైద్యుల సూచనల మేరకు స్థానిక కౌన్సిలర్ ల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. 300 మందికి వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోగా వారి వ్యాధులకు సంబంధించిన మందులు పంపిణీ చేశామని చెప్పారు. ఇదే విధంగా పలు గ్రామాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, గ్రామ వైద్యులు ఉడుగుల సురేష్ పాల్గొన్నారు.

# తాత్కాలిక పద్ధతిలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తు ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

జిల్లాలోని మహాత్మాజ్యోతి బాపులే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో వివిధ సబ్జెక్టుల్లో విద్యా బోధనకు తాత్కాలిక పద్దతిలో అతిథి అధ్యాపకులు, ఉపాధ్యాయుల నియామకాలు చేపడుతన్నట్లు ఆర్‌సిఓ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గోపిచంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయవలసి ఉంటుందని, హిందీ, ఇంగ్లీష్, గణితం, బయోసైన్స్, ఫిజికల్ సైన్స్, సోషల్, సబ్జెక్టుల్లో విద్యాబోధన ఇంగ్లీష్ మీడియం బోధన చేయవసలి ఉంటుందని అన్నారు. ఆకస్తి గల అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు గల సర్టిఫికెట్లతో మహాత్మా జ్యోతి బాపులే బాలుర కళాశాల, పాఠశాల ఆసిఫాబాద్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చివరి తేది ఈనెల 29 అని వీటికి సంబంధించి డెమో మరియు ఇంటర్వ్యూ ఆసిఫాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపులే బాలుర గురుకుల పాఠశాలలో 30వ తేదీన నిర్వహించబడునని కన్వీనర్ వెంకటప్రసాద్ తెలిపారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్, మాథ్స్, బోటని, ఫిజిక్స్, సెమిస్ట్రీ వెకన్సీ కలవని, పీజి మరియు బీఈడి అర్హత ఉన్నవారు దరఖాస్తు చేఉసకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 8309007172 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పిజి మరియు బీఈడి తప్పనిసరిగా ఉండాలని వారు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ జిఆల్ల పరిషత్ ఉన్నత పాఠశ్యాలలో 1988-89 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీక సమ్మేళనం ఆదివారం స్థానిక రోజ్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులు రమేష్, దత్తుమూర్తి, పద్మాకర్, కొమరయ్య, ప్రతిభ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరిని ఒకరు అప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తుల్లో ప్రభుత్వ , ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యా వైవాహిక ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ సభ్యుల వివరాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. భోజనం అనంతరం డాన్స్‌లు చేస్తూ , సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ ఆనంద ఉత్సవాలతో గడిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మోహన్, ఖాజా మసియెద్దీన్,ముక్త సంతోష్, సువర్ణ, గీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్, సంతోష్, దీపక్, శ్రీనివాస్, అమర్, ప్రవీణ్, సతీష్, సురేష్‌బాబు, రమేష్, జాడి పెంటయ్య, సురేష్, నగేష్, మాధవి, ఉష శ్రీ, గీత, అరుణ, అర్చన, పృ్మ, శ్రీవేది, భారతి, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు కానున్న ఆదిలాబాద్, నిర్మల్, కొమురం భీం ఆసిఫాబాద్ మరియు మంచిర్యాలలో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ గోపిచంద్ రాథోడ్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాలు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ఎస్ వెంకట ప్రసాద్ కనిసి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

# సెంటినరీ కాలనీలో గడప గడపకు బీజేపి ప్రచారం

రామగిరి–ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్,గడప గడపకు బీజేపి నినాదంలో భాగంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సనీల్ రెడ్డి ఆదేశాల మేరకు రామగిరి బీజేపి పార్టీ ఆద్వర్యంలో సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ లో ప్రతీషాప్ కి తిరుగుతూ ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ పారదర్శక పాలనను వివరించి బీజేపి పథకాలను తెలియజేసారు. అనంతరం రామగిరి బీజేపి ఇంచార్జి మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే దేశ అభివృద్ది అని 9 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వం పరిపాలనలో గ్రామాలకు డైరెక్టు గా నిధులు ఇచ్చిన ఘనత బీజేపి ప్రభుత్వందే అన్నారు.గతంలో రాష్ట్రాలకు నిధులు ఇస్తే ముఖ్య మంత్రులు ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన నిమోజక వర్గాలకు నిధులు మళ్ళించే వారని ఇప్పుడు దేశ ప్రదాని గ్రామాలకు ఇవ్వడం వలన గ్రామాలు అభివృద్ది చెందుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి పనిలో కేంద్రం వాటా ఉందని ప్రజలు గమనించాలని రాబోయె రోజుల్లో మంథని లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ మరియు సోషల్ మీడియా నియోజకవర్గ జాయింట్ కన్వినర్ తొట్ల రాజు,సీనియర్ నాయకులు పెద్దోళ్ళ ఐలయ్య, శ్రీమల్ల తిరుమల్,చక్రి,తీగల శ్రీదర్,శ్రీకాంత్, కందుల రమేష్,జంగపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు నుండి అక్రమంగా ఇసుక దోపిడీ

**- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**

**చోద్యం చూస్తున్న అధికారులు**

మంథని రూరల్ – ప్రభాతవార్త

మండలంలోని మానేరునది నుండి ఇసుక మాఫీయా పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక దోపిడీ చేస్తున్నారు. మండలంలోని మానేరు తీర గ్రామాలైన గోపాల్‌పూర్, చిన్న ఓదాల, సోమన్‌పల్లి, వెంకటాపూర్ త దితర గ్రామాల నుండి అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దోపిడీ సాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు ఈ గ్రామాల నుండి అనేక ట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాయి. ఇసుక మాఫియా శనివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు యదేచ్చగా మానేరు ఇసుకను యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలిసినను సంబంధిత అధికారులు చూసిచూ డనట్లుగా వ్యవహరించటంతో అక్రమార్కులు నిర్భయంగా ఇసుకను తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుకను తరలించే వారు తాము అధికారులతో మాట్లాడుకున్నామని తమను ఎవరూ పట్టుకోరని బహిరంగా చెప్పటం విశేషం. అక్రమంగా ఇసుకనను తరలించే ట్రాక్టర్ డ్రైవర్లు అతివేగంగా వాహనాలలను నడిపించటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామాల ప్రజలు తెలిపారు. అక్రమంగా ఇసుకను తతరలించే వారి మూలంగా సాండ్‌టాకీ ్ల యజమానులు తీవ్రంగా నష ్టపోతున్నారు. అక్రమార్కులపైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గతంలో పలుసార్లు సాండ్‌టాక్సీ యజమానులు మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు వినతిపత్రాలు అందించారు. ఇప్పటికైన మానేరు తీరం నుండి సాగుతున్న అక్రమ ఇసుక దందాను అదికారులు అరికట్టి అక్రమార్కులపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మానేరు తీర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.




నేడి సమాజంలో విద్యా వ్యాపారంగా మారిపోయిందని, కేజీల లెక్కన విద్యను అమ్ముకుంటున్నారని, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్‌కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా మారిందని, నాణ్యమైన విద్య పేరిట ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా దందా ప్రారంభించారని వారన్నారు. పేద, మధ్య తరగతి పిల్లల తల్లిదండ్రులు వారి సంపాదన పాఠశాల ఫీజులకు సరిపోవడం లేదని వారన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రంగు రంగుల కరపత్రాలతో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ పేద ప్రజలను ఆకట్టుకుంటున్నారని, విద్యతోపాటు పాఠశాలలో ఫీజులు, బట్టలు, బూట్లు, బెల్ట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌ల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారని వారన్నారు. వీటితోపాటు వ్యాన్ ఫీజు, ఇతర రకాల ఫీజులతో ప్రారంభంలో మాయ మాటలు చెప్పి తర్వాత తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహిస్తూ కార్పొరేట్ స్థాయిలో అధిక ఫీజులు వసూలుచేస్తున్నారని వారన్నారు. విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల సంబంధించిన విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలో ఇచ్చే మామూళ్ల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని కలిపి ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్కేజీ విద్యార్థులకు 30వేలకు రూపాయలకు పైగా, సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించాల్సి వస్తుందని వారన్నారు. పాఠశాలల్లో ఎక్కడ మౌళిక వసతులు లేకపోయినప్పటికీ, ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నప్పటికీ పట్టించుకునే వారే లేరని, ప్రభుత్వం ఒకే ఫీజు విధానాన్ని తీసుకు రావాలని, అధిక ఫీజుల దందాలు అరికట్టాలని, అనుమతులు లేని పాఠశాలలపై, అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ బృందం జిల్లా కలెక్టర్, డిఇఓను కలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి నవీన్, మహేందర్, శ్రీను తదితరులున్నారు.

# గుడ్ మార్నింగ్ గోదావరిఖనిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గుడ్ మార్నింగ్ గోదావరిఖని కార్యక్రమంలో భాగంగా స్థానిక జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో వాకింగ్ చేసుకుంటూ పలువురిని ఆదివారం పలకరించారు. వారితో మమేకమై వాకింగ్ చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, వాకింత్‌తోపాటు చిన్న చిన్న వామొప్స్, అలాగే ఎక్సర్సైజ్ రోజు దిన చర్యలో భాగం కావాలని, తద్వారా ఆరోగ్యవంతు అవుతారని, అలాగే వారితో పలు అంశాల గురించి మాట్లాడారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో రామగుండం ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని మార్నింగ్ వాకర్స్ ఆయన పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాకుండా నియోజక వర్గం చుట్టూ పక్కల ఏ ఊరు కెళ్లినా, ఏవీధికి వెళ్లినా, ఏ వాడకెళ్లినా మక్కాన్‌సింగ్ గెలుపు ఖాయం అయ్యిందని, చాయ్ హోటల్స్, ఆటో స్టాండ్, బస్టాండ్‌లలో, రైల్వే స్టేషన్లలో, లేబర్ అడ్డాలో, షాపింగ్ కాం ప్లెక్స్‌లో, కూరగాయ మార్కెట్లలో, గ్రూప్ మీటింగ్‌లలో, ఒక దగ్గరేమిటి ఎక్కడికి వెళ్తే అక్కడ మక్కాన్‌సింగ్‌కు ఓటేయాలని ప్రజలంతా చర్చించుకుంటున్నారని ఆయనకు తెలియజేశారు. ఆయన వెంట కార్పొరేటర్ ముస్తాఫా, నాయకులున్నారు.

# మంథనిలో కొనసాగుతున్న ఇంటింటికి బిజెపి కార్యక్రమం

మంథని – ప్రభాతవార్త



ఇంటింటికి బిజెపి కార్యక్రమం మంథనిలో ఆదివారం పట్టణంలోని 11వ వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించినీ ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం కుటుంబానికి అందుతుందనిన గ్రామాల్లో జరిగే అన్ని అభివృద్ధి పనులకు నిధులు కేంద్రప్రభుత్వం ద్వారనే వస్తున్నాయన ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలో నిలబడుతున్న చందుపట్ల సునీల్‌రెడ్డికి మద్దతుఇచ్చి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కేంద్రంలో రాష్ట్రంలో, మంథనిలో బిజెపి అనే నినాదంతో వారు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భోగోజు శ్రీనివాస్, కొండపాక సత్యప్రకాశ్, రాపర్తి సంతోష్, ఆకుల అరుణ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజల సేవలో ముందుండే మక్కాన్‌సింగ్‌ను ఆదరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రజల సేవలో ముందుండే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఈసారి ఆదరించి, ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ నాయకురాలు, ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్‌కోరారు. యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ కుందనపల్లి గ్రామ ప్రజలను, మహిళలనను ఆదివారం ఆమె అప్యాయం పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రధాన సమస్య పక్కనే ఉన్న బూడిద చెరువు వలన వీచే లాగి దుమారాల వలన బూడిద లేచి గాలిలో కాలుషం వల్ల తాము అనారోగ్యాలకు గురవుతున్నామని, సురక్షిత తాగునీరు కూడా సరఫరా జరగడం లేదని, గ్రౌండ్ వాటర్‌లో ఇతనాల్‌కు సంబంధించిన కెమికల్ అవశేషాలు కలుస్తున్నాయని ఆమెకు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మనాలీ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలిపిస్తే సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తారని అన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

రామగిరి–ప్రభాతవార్త

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గత వారం రోజుల క్రితం చేపల వేటకు వెళ్ళి మరణించిన పోలుదాసరి లక్ష్మణ్ కుటుంబాన్ని ఆదివారం రోజు ముదిరాజ్ మహాసభలు మంథని ఇంచార్జ్ అట్టెం రమేష్ పరామర్శించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ రెండు వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సంధర్భంగా అట్టెం రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన పోలుదాసరి లక్ష్మణ్ చిన్న వయసులో చనిపోవడం భాధాకరం అన్నారు.మంథని నియోజకవర్గ ముదిరాజ్ కులస్తులకి ముదిరాజ్ మహాసభ అండగా ఉంటుందని తెలిపారు.రాబోయె రోజుల్లో లక్ష్మణ్ కుటుంబానికి ఇంకా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.

# రసీదు లేకుండా విత్తనాలు విక్రయిస్తే చర్యలు

నర్సింహులపేట, జూన్ 25, ప్రభాతవార్త

రైతులకు విక్రయించే విత్తనాలకు ఏలాంటి రశీదు ఇవ్వకుండా విక్రయిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేధికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...రైతులు ఎరువులు,విత్తనాలు కొనెటప్పుడు తప్పని సరిగ్గా విక్రయదారుల నుండి రశీదులు తీసుకోవాలన్నారు. రశీదులు ఇవ్వని దుకాణం నిర్వాహాకులు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -ముదిరాజ్ మహాసభలు మంథని ఇంచార్జ్ అట్టెం రమేష్ డిమాండ్

రామగిరి-ప్రభాతవార్త



ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన ముదిరాజ్ మంథని నాయకులు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ముదిరాజ్ మహాసభ మంథని నాయకులు దహనం చేశారు. ఈ సంధర్భంగా ముదిరాజ్ మహాసభలు మంథని నియోజకవర్గ ఇంచార్జ్ అట్టెం రమేష్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డిని మహిళలు నిలదీసెటప్పుడు ఓ యూట్యూబ్ చానల్ కెమెరామెన్ వీడియో తీసినందుకు అతడిని తిట్టి, కొట్టడమే కాకుండా ముదిరాజ్ కులస్తులని కించపరిచిన ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేసారు. పాడి కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పేంత వరకు ప్రతిరోజు నిరసనలు ఉంటాయని పేర్కొ న్నారు. రాబోయె రోజుల్లో కౌశిక్ రెడ్డి ఎక్కడ కనబడిన భౌతిక దాడులకు కూడా వెనుకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి శేఖర్, పోతరవేని క్రాంతి, నూనె రాజేశం, సాగర్ల తిరుపతి, మట్ట రాజ్ కమార్, యాదగిరి, ఓదెలు, మొగిలి, రవి రాజయ్య, సరోజన, కవిత, రాజేశ్వరి, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీలో గడప గడపకు బీజేపి ప్రచారం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్, గడప గడపకు బీజేపి నినాదంలో భాగంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సనీల్ రెడ్డి ఆదేశాల మేరకు రామగిరి బీజేపి పార్టీ ఆద్వర్యంలో సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ లో ప్రతీషాప్ కి తిరుగుతూ ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ పారదర్శక పాలనను వివరించి బీజేపి పథకాలను తెలియజేసారు. అనంతరం రామగిరి బీజేపి ఇంచార్జి మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే దేశ అభివృద్ధి అని 9 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వం పరిపాలనలో గ్రామాలకు డైరెక్టు గా నిధులు ఇచ్చిన ఘనత బీజేపి ప్రభుత్వందే అన్నారు. గతంలో రాష్ట్రాలకు నిధులు ఇస్తే ముఖ్యమంత్రులు ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన నిమోజక వర్గాలకు నిధులు మళ్ళించే వారని ఇప్పుడు దేశ ప్రదాని గ్రామాలకు ఇవ్వడం వలన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి పనిలో కేంద్రం వాటా ఉందని ప్రజలు గమనించాలని రాబోయె రోజుల్లో మంథని లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ మరియు సోషల్ మీడియా నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ తొట్ల రాజు, సీనియర్ నాయకులు పెద్దోళ్ళ ఐలయ్య, శ్రీమల్ల తిరుమల్, చక్రి, తీగల శ్రీదర్, శ్రీకాంత్, కందుల రమేష్, జంగపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తకణాలు దానం చేసిన వైకే ఫౌండేషన్ రాష్ట్ర పిఆర్ఓ యశ్వంత్ గౌడ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కరీంనగర్ జిల్లా కేంద్రం లోని మెడికవర్ ఆసుపత్రిలో ఉన్న గోదా వరిఖని యైటింక్ల యిన్ కాలనీకి చెందిన రాజయ్యకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్త కణాలు కావాలని వైకే ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బుర్ర బాబు గౌడ్‌కు సమాచారం ఇవ్వగా, స్పందించినన వైకే ఫౌండేషన్‌రాష్ట్ర పిఆర్ఓ పంజాల యశ్వంత్ గౌడ్ ఆదివారం నేరుగా కరీంనగర్‌కు వెళ్లి ఎంజిఆర్ బ్లడ్ బ్యాంక్‌లో ఓ పాజిటివ్ రక్త కణాలు దానం చేసి మానత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం, రక్త కణాలు ఎవరికి అవసరం ఉన్న వచ్చి ఇవ్వడానికి సిద్ధంగా ఉంటానని, అలాగే యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వైకే ఫౌండేషన్ ఆశయాల కోసం నిరంతరం తాను కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా యశ్వంత్‌ను వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కండెం సురేష్, యువకులు అభినందించారు. రక్తకణాల దాత యశ్వంత్‌కు రాజయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్ట్ తులసిచందుకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

### మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

స్వతంత్ర జర్నలిస్ట్‌గా మతోన్మాదం, మనువాద ఆగడాలు అరాచకాలను ప్రశ్నించినందుకు జర్నలిస్ట్ తులసిచందుకు ఫోన్లు చేసి చంపుతామని బెదిరిస్తున్న ఆర్ఎస్ఎస్ ఆగడాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో శాంతి మతసామరస్యాలను పెంపొందించాలనే దృడ సంకల్పంతో అనేక సామాజిక మాధ్యమాలలో విశ్లేషణలు చేస్తున్న ఆమేపై బెదిరింపులకు పాల్పడటం ప్రజస్వామిక హక్కును కాలరాయడమే అన్నారు. చంపుతామని బెదిరించడం ఆటవిక చర్యగా అభివర్ణించారు. గతంలో ప్రశ్నించిన గౌరి లంకేష్, కల్బుర్గి ఫన్సా రే ధబోల్కర్‌లను హతమార్చిన మాతోన్మాద గుండాలు ఇప్పుడు తులసిచందును హత్య చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. తులసిచందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ తులసిచందుకు సంఘీభావంగా నిలువాలని కోరారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు దోసల ప్రేమ్‌కుమార్, లక్కం బాబు, రాకేష్, గణేష్, సత్యం, దోసల శ్రీకాంత్ నాండెడ్ మనోజ్‌కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బసంతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బసంతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. 1993-94 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 30 సంవత్సరాల అనంతరం పాఠశాలలో చదువుకున్న అప్పటి విద్యార్థులంతా వివిధ హోదాల్లో నేడు సమ్మేళనానికి హాజరయ్యారు. తమ కుటుంబ సభ్యులతోకలిసి కార్యక్రమానికి హాజరైన అప్పటి పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంబుర పడ్డారు. తాము చదివిన తరగతి గదులను, ఆడిపాడిన పాఠశాలప్రాంగణమంతా కలియ తిరిగి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఆడి పాడి ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ గుర్తింపుకార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్‌తోపాటు గద్దల మహేందర్, మామిడిపల్లి ఎల్లయ్యతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేష్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

### -జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామగిరి-ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ మాజీ రామగిరి మండల యూత్ అధ్యక్షుడు గారబోయిన నరేష్ మృతి తీరని లోటని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో గారబోయిన నరేష్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, పూదరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మృత్యువు ఓడించింది....

వీర్నపల్లి, ప్రభాతవార్తః



రెక్కాడితే గాని దొక్కాడని ఆ నిరుపేద కుటుంబ పరిస్తితిని అనారోగ్యం కుదువుకు గురిచేసింది. మూత్రపిండాల వ్యాధి మృత్యువు రూపంలో ఇంటి పెద్ద దిక్కును కబలించింది. ఈ విషాద ఘటన వీర్నపల్లి మండలం రంగంపేటలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కమ్మరి మహేష్(38) ఇటీవల దళిత బంధు పథకానికి ఎంపికయ్యాడు. ఊరిలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, చెప్పుల షాపు నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూత్రపిండాల వ్యాధికి గురైన మహేష్ ఆదివారం సాయంత్రం ఇంటి వద్ద మృతి చెందాడు. మృతుడికి భార్య రమ, కుమారులు అరవింద్, రాకేష్, కుమార్తెలు శ్రావణి, హిమబిందు, జున్ను ఉన్నారు. దీంతో మృతుడి ఇంటి వద్ద బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ఎడ్చిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచి లింగం, ఎంపీటీసీ రేణుక ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఎబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ అజయ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలనని, ప్రభుత్వ పాఠశాలలో యూనిఫారంలు, బుక్స్ అందించాలని, మూసివేయబడ్డ 8624 ప్రభుత్వ పాఠశాలలను తిరిగి పునర్ ప్రారంభం చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యను పటిష్టపరచాలని, గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలపైన వెంటనే చర్యలు తీసుకోవాలని, డిఎస్సి, ఎంఇఓ రిక్రూట్మెంట్ విడుదల చేసి, వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని తదితర డిమాండ్లతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# దుర్గామాత బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :






నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ వార్డులో దుర్గామాత ఆలయంలో ఆదివారం రోజున బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకులకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటి వారు, మహిళలు మంత్రికి మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతరెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని గోల్కొండ బోనాలు ప్రారంభమయ్యాయని, ఆ బోనాల తర్వాత రాష్ట్రమంతటా బోనాల పండుగ ప్రారంభమైనట్లు తెలిపారు. ఆషాడమాసంలో ప్రతీ ఒక్కరూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని, చల్లంగా ఉంచమని అమ్మవారిని వేడుకుంటారని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల వేడుకలను ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించారని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వర్షాలు సకాలంలో పడాలని, పంటలు సమృద్ధిగా పండాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఆలయానికి 15 లక్షలు మంజూరుచేసి నిర్మించామని తెలిపారు. అడెల్లి పోచమ్మ ఆలయాన్ని 15 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. నందిగుండం దుర్గామాత, గండి రామన్న, చింతకుంటవాడ, బాలాజీ వాడ, బుధవార్‌పేట్‌లలో ఇలా పట్టణంలోని అన్ని ఆలయాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాకముందు ఏ ప్రభుత్వాలు ఆలయాలను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి కేసీర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నట్లు తాను దేవాదాయశాఖ మంత్రిగా ఉండడం వల్లనే నిర్మల్‌లో ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేసుకుంటున్నట్లు తెలిపారు.

# గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజల పై ఉండాలి

## -ఎంపీపీ గడ్డం శ్రీనివాస్



దండేపల్లి, ప్రభాతవార్త

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలంటే గ్రామదేవతల ఆశీస్సులు గ్రామస్థులపై ఎల్లప్పుడు ఉండాలని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎంపీ పీ గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం మొద లయ్యే ముందు గ్రామ దేవతలకు యాట పోతులు బలి ఇవ్వడం ఆన వాయితీగా వస్తున్న ఆచారం అని అన్నారు. పోచమ్మ తల్లి, పెద్దమ్మ, మహాలక్ష్మీ, భూలక్ష్మీ దేవతలకు పూజలు చేయడం ఆనవాయితీగా జరుగుతుందని ఇలా చేయడం వల్ల ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండి పాడి పంట సమృద్ధిగా పండడం జరుగుతుందని ప్రజల ప్రగాఢ నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కల దేవేంద్ర కొమరయ్య, ఉపసర్పంచ్ అక్కల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గొర్ల మధుకర్, గ్రామ పెద్దలు లింగాల రాజయ్య, అక్కల పోచయ్య, ఆకుల రమేష్, అక్కల రాజన్న, గోపు రవి, మల్యాల శ్రీనివాస్, చుంచు చందు, కట్ల మల్లేష్, కట్ల రాజన్న, పెంకర్ల లింగయ్య, పెంకర్ల గౌరయ్య, ఎంబడి తిరుపతి, గోపతి తిరుపతి, బర్పటి పెద్దయ్య, అక్కల సత్తయ్య, ముద్దసాని సంతోష్, చెల్ల రవి, గోపతి పోచయ్య, గొర్ల శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాదిగ కుల బాంధవుల సమావేశం

మందమర్రి, ప్రభాతవార్త



ఆదివారం పట్టణంలోని సింగరేణి పాఠశాల ఆవరణలో మాదిగ కుల బంధువుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కుల బాంధవుల వేదిక సమ్యులు పలువురు మాట్లాడుతూ జాతి ప్రజల ధ్యేయంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కుల బాంధవులపై ఎవరైనా కించపరిచే విధంగా మాట్లాడిన వేధించిన సంఘటితంగా వారిపై పోరాటం చేయాలని తెలిపారు. రాజకీయా లకతీతంగా ఈ వేదిక నిర్వహణ సాగాలని చెప్పారు. మాదిగ కుటుంబాల వనభోజనాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మాదిగ జాతి ప్రజల కోసం ఉద్యోగుల నుండి ప్రతి నెలా 200 రూపాయల రుసుము కూడా సేకరించాలని వెల్లడించారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు కూడా ఈ వేదిక కృషి చేస్తుందని చెప్పారు. సభ్యులందరు సంఘటితంగా ఉంటే మాదిగ జాతా అభివృద్ధిని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. త్వరలో ఒక కార్యాలయాన్ని కూడా మందమర్రి మార్కెట్‌లో ప్రారంభించారని నిర్ణయించారు. త్వరలోనే మరో సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మందమర్రి మాదిగ కుల బాంధవులు ఇతర సంఘాలకు కులాలకు ఆదర్శంగా సంఘం పోరాడాలి అని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాదిగ కులా బంధాల వేదిక నాయకులు కుఆమర్, కంపల్లి సమ్మయ్య, ఎన్.రాజలింగు, దాసరి రాజనర్సు, రొడ్డ మోహన్, సంఘీ రవి, కొలువురు విజయ్ కుమార్, వాసాల సంపత్ , ఆవునూరి పోశం, గరిగ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణం వార్డు నెం.14లోని పవర్‌హౌజ్ దగ్గర ఆదివారం అంబేద్కర్ భవన నిర్మాణానికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో పంచాయతీ రాజ్ నుండి మంజూరు చేసిన 6 లక్షల రూపాయల నిధులతో అంబేద్కర్ భవన నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నియాజోద్దీన్ బాబా, అంబేద్కర్ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ ఆలయానికి రిటైర్డ్ ఎంపిడివో రాఘవులు రూ.లక్ష విరాళం

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అడెల్లి శ్రీ మహాపోచమ్మ అమ్మవారి దర్శనం నిమిత్తం బోథ్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపిడివో రాఘవులు, ఆయన కుమారుడు సి.హెచ్. రమేష్, వారి కూతుర్లతో వచ్చి ఆలయ అధికారులకు రూ.1,11,100 రూపాయల విరాళం అందజేశారు. వీరిచే ఆలయ అర్చకులు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు జేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సీనియర్ అసిస్టెంట్ రమణరావు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కట్ట మైసమ్మ తల్లి బోనాలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీలో ఆదివారం భక్తిశ్రద్ధలతో కట్టమైసమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ బోనాలతో సర్‌సిల్క్ ఎల్‌బిఎస్ మార్కెట్ నుండి ఆర్పీ రోడ్ కాలనీ వీధుల మీదుగా ఊరేగింపు చేశారు.ఈ ర్యాలీ కట్టమైసమ్మ ఆలయం వరకు చేరుకుని మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సతీమణి కోనేరు రుక్మిణి దంపతులు పాల్గొని మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు నవీన్‌గౌడ్, కార్యదర్శి వెంగ నగేష్, కోశాధికారి శంకర్‌లింగం, సహ కోశాధికారి గోపి, నారరాజు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.